'కాసాని' గెలుపుతోనే..

బీసీల ఐక్యతను దెబ్బ తీసేందుకు ఆధిపత్యవర్గాల కుట్ర

చేవెళ్ల ఎన్నికలో ఆలోచన చేయాలంటున్న బీసీ సంఘాలు



బీసీల రాజ్యాధికారానికి పునాది

చేవెళ్ల లోక్‌సభ ఎన్నికతోనే బీసీ కులాలు రాజ్యాధికారానికి పునాది వేసుకోవాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి. ఆధిపత్య వర్గాలు బీసీ వర్గాలు ఏకం కాకుండా ప్రయత్నం చేస్తున్నాయని నేతలు మండిపడుతున్నారు. బీసీ కులాలను అణచివేతకు గురిచేస్తున్న రాజకీయ పార్టీలకు ఓటు వేసే విషయంలో బీసీలంతా ఆలోచన చేయాలని వారు పేర్కొంటున్నారు. బీసీలకు బీఆర్ఎస్ తప్ప ఇతర పార్టీలేవీ ప్రాధాన్యత ఇవ్వడంలేదని బీసీ నేతలు వాపోతున్నారు. చేవెళ్ల లోక్‌సభలో బీసీలకు బీఆర్ఎస్ మంచి అవకాశం కల్పించిందని చెబుతున్నారు. బీసీల సమస్యలపై మాట్లాడే గళం పార్లమెంటులో ఉండాలని, బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతోనే అది సాధ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు బీసీలంతా క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిస్తున్నారు.

- రంగారెడ్డి, మే 9 (నమస్తే తెలంగాణ)

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి రావాలి. ఎన్నో ఏండ్ల తర్వాత చేవెళ్ల గడ్డపై ఒక బీసీ నేతకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం వచ్చింది. బీసీలంతా ఒక్కసారి ఆలోచించి, పార్టీలకతీతంగా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కాసాని గెలుపొందితే లోక్‌సభలో తెలంగాణ గొంతుక వినిపించడంతో పాటు బీసీల సమస్యలపై పార్లమెంట్‌లో పోరాటం చేస్తారు.

– చందిప్ప జంగయ్య, మల్లారెడ్డిగూడ(షాబాద్)

కాసాని గెలుపు ఖాయం

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపొందడం ఖాయం. గతంలో బీఆర్ఎస్ తరపున గెలిచిన ఇద్దరు ఎంపీలు సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరి మళ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారు. పదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచింది.

– బండ అజయ్‌కుమార్, రుద్రారం(షాబాద్)

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీసీలను అణచివేయాలన్న లక్ష్యంతో బీసీ నాయకత్వాన్ని ఎదగనీయకుండా కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత, ఓటు రుచి దెబ్బ చూపిస్తాం. బీఆర్ఎస్ బలపరచిన బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు వెన్నంటి ఉంటాం. లేకపోతే వచ్చే ఐదేండ్లు అగ్ర కులహంకారానికి పని చేయాల్సి వస్తుంది. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

– శరణ్ భూపాల్, యాలాల మండల ప్రచార కమిటీ కార్యదర్శి

సమయం ఆసన్నమైంది

బీసీలు ఏకం కావాల్సిన సమయం వచ్చింది. బీసీలు ఏకమై అగ్ర వర్గాల రాజకీయ నాయకులను గతంలో గెలిపించుకుంటే వారి వల్ల బీసీలకు ఎలాంటి లాభం జరుగలేదు. కాసాని జ్ఞానేశ్వర్ గతంలో బీసీ కులాలను ఒక్క చోటుకి తెచ్చి ఐక్యవేదికను ఏర్పరిచారు. బీసీలను అవమానపర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల దురహంకార మాటలకు త్వరలోనే సమాధానం చెప్తాం.

– గోవిందు, ఎన్మేపల్లి, యాలాల మండలం

బడుగు బలహీన వర్గాల నేతను గెలిపించుకుందాం

బడుగు బలహీన వర్గాల నేత చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు బీసీ బిడ్డలందరూ ఏకమవ్వాలి. బీసీల్లో ఐక్యత లేదని ఉన్నత వర్గాల నాయకులు హేళన చేసి మాట్లాడుతున్న విషయాన్ని బీసీలు గమనించి మన ఓటుతో సత్తా ఏంటో చూపించాలి. మన నేతను గెలిపించి పార్లమెంట్‌కు పంపితే బీసీల గొంతుకను వినిపిస్తారు.

– వడ్డె వెంట్‌రాములు, మోత్కూర్, దోమ మండలం

బీసీలను గేలిచేస్తున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి

ఉన్నత వర్గాలకు చెందిన నాయకులు బీసీలను గేలిచేస్తూ.. మీ బీసీలకు దమ్ముంటే మీ నాయకుడు జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల గడ్డపై గెలిపించుకోండని సవాల్ విసురుతున్నారు. అదే సవాల్‌ను చాలెంజ్‌గా తీసుకొని బీసీ వర్గాలంతా ఏకమై కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి వారి సరైన బుద్ధి చెప్పాలి. బలహీనతను వదిలి ఓటు అనే బలాన్ని ఉపయోగించుకొని మన నాయకుడిని గెలిపించాలి.

– మంగలి సత్యయ్య, మోత్కూర్, దోమ మండలం

కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం

బీసీలను గుర్తించి ఎంపీగా చేవెళ్ల నుంచి పోటీ చేయడానికి జ్ఞానేశ్వర్‌కు కేసీఆర్ అవకాశమిచ్చారు. బీసీలందరూ ఏకమై కాసానిని గెలిపించి ఆయనకు కానుకగా ఇద్దాం. బీసీల చైతన్యాన్ని చాటాలి. పార్లమెంట్‌లో బీసీల గళాన్ని వినిపించడానికి అవకాశం వచ్చింది. కదం తొక్కి.. ప్రజలను తప్పుదోవపట్టించే నాయకులకు బుద్ధి చెప్పాలి.

– పోలెమోని అశోక్ ముదిరాజ్, దాసర్లపల్లి, కందుకూరు

జెండాలను పక్కన పెడుదాం

పార్టీలకతీతంగా జెండాలను పక్కన పెట్టి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలి. అందుకోసం బీసీలందరూ కలిసి రావాలి. నిస్వార్థంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి జ్ఞానేశ్వర్ పోరాడుతుండు. కొన్నేండ్లుగా అగ్రకులాల వారు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకుండ్రు. బీసీల పక్షాన మాట్లాడడానికి కాసానికి అవకాశం ఇవ్వాలి.

– ఆనేగౌని దామోదర్‌గౌడ్, పులిమామిడి, కందుకూరు

కాసానే నయం

కాంగ్రెస్, బీజేపీల కంటే చేవెళ్ల ఎంపీగా బీఆర్ఎస్ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వరే నయం. ఆయన కొంత ప్రజలతో సంబంధం ఉన్న బీసీ నాయకుడు. ఆయన గెలిస్తే పార్లమెంట్‌లో మన ప్రాంత సమస్యలపై చర్చించగల అవకాశముంటుంది. కాంగ్రెస్, బీజేపీ అయితే చర్చించే అవకాశం తక్కువ. బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

– నారాయణ, ఆటో డ్రైవర్, సులేమాన్ నగర్, రాజేంద్రనగర్

ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలి

దమ్ముంటే చేవెళ్లలో బీసీ నాయకుడిని గెలిపించుకోండి చూద్దాం అంటూ ఓ నాయకుడు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను అందరూ గుర్తు పెట్టుకుని ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలి. బీసీలంతా ఒకసారి ఆలోచించి చేవెళ్ల గడ్డపై కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారు.

– వెంకటేశ్, మేస్త్రీ, శాస్త్రీపురం, రాజేంద్రనగర్

చేవెళ్ల గులాబీ అడ్డా.. కాసాని గెలుపు పక్కా..

చేవెళ్ల గులాబీ అడ్డా.. కాసాని గెలుపు పక్కా.. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను కోరుకుంటున్నారు. బీసీలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు సమన్యాయం దక్కిందని, పార్లమెంట్‌లో బీసీల బలం పెరిగేలా బీఆర్ఎస్‌కు మెజార్టీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు.

– పల్లపు మధుకర్, శేరిలింగంపల్లి

బీసీలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ రావాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది. బీసీలతో పాటు అన్ని వర్గాలకు న్యాయం చేకూరాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. చేవెళ్ల బీసీ అభ్యర్థి కాసానికి పూర్తి మద్దతునిచ్చేందుకు శేరిలింగంపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

– లక్ష్మీనారాయణ ముదిరాజ్, చందానగర్

కాసాని గెలుపును ఎవరూ ఆపలేరు

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపును ఎవరూ ఆపలేరు. చేవెళ్లలో కాసానిని గెలిపించి బీసీల ఐక్యత, సత్తాను చాటుతాం. బీసీలకు బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పెద్దపీట వేసింది. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు, కాంగ్రెస్, బీజేపీల జిమ్మిక్కులను ఎవరూ నమ్మరు. బీసీలను కించపరుస్తూ మాట్లాడిన అగ్రవర్గ నాయకుడికి తగిన బుద్ధి చెప్పాలంటే జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి.

– భీంసేన్‌చారి, గట్టేపల్లి, ధారూరు మండలం

తగిన గుణపాఠం చెప్పాలి

దమ్ముంటే చేవెళ్లలో బీసీ నాయకుడిని గెలిపించుకోండి చూద్దాం అంటూ ఓ నాయకుడు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను అందరూ గుర్తు పెట్టుకుని ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలి. ఏ పార్టీలో ఇవ్వని విధంగా బీఆర్ఎస్ పార్టీలో ఆరుగురు బీసీ నేతలకు ఎంపీ అభ్యర్థులుగా అవకాశం కల్పించారు. బీసీలంతా ఒకసారి ఆలోచించి కాసానిని గెలిపించాలి.

– రుమ్మ వెంకటేశం, నాగసముందర్, ధారూరు మండలం

'దానం' బీడీలు చుట్టుకునే వాడన్నాడు

- ఆ మాటలన్న సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లపై పడుతావా?
- ఇలాంటి జంప్ జిలానీకి ఓట్లు వేయొద్దు
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్

ఖైరతాబాద్ రోడ్‌షోలో సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్

రోడ్‌షోలో బీఆర్ఎస్ కార్యకర్త ఉత్సాహం

ఖైరతాబాద్, మే 9: దానం నాగేందర్ పంజాగుట్టలో బీడీలు, సిగరేట్లు అమ్ముకునే వాడంటూ అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, నేటి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను మరిచిపోయినట్లు ఉన్నారు, ప్రభుత్వం మారగానే రేవంత్ కాళ్లపై పడ్డాడు' అంటూ బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ అన్నారు. గురువారం రాత్రి ఖైరతాబాద్‌లో రోడ్‌షోను నిర్వహించారు. తెలంగాణ కళారూపాలు ఉట్టిపడే విదంగా డప్పు చప్పుళ్లు, బోనాలు, కోలాటాల మద్య ఈ రోడ్‌షో సాగింది. ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్, లక్ష్మీనగర్, మార్కెట్, రైల్వే గేటు మీదుగా బడా గణేశ్ వరకు సాగింది. పద్మారావు మాట్లాడుతూ.. 40 ఏండ్లుగా ఖైరతాబాద్‌తో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. దానం నాగేందర్ లాంటి జంప్ జిలానీలకు ఓట్లు వేస్తే వ్యర్థమవుతుందని, ప్రజలు ఇంటి ముందు కలవడానికి పోతే.. వెనుకవైపు నుంచి ఇంట్లోకి వెళ్తారని, ఇట్లాంటి అందుబాటులో లేని నేత మనకు అవసరమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కె.ప్రసన్న రామ్మూర్తి, మన్నె గోవర్ధన్‌రెడ్డి, గజ్జెల ఆనంద్, అంజన్‌కుమార్, తాండ్ర మేఘన, తేజాచౌదరి, చందు పాల్గొన్నారు.

తనకు రాజకీయం నేర్పింది తన తండ్రి పేజేఆర్ అని, రాజకీయ జీవితం ఇచ్చింది మాత్రం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దంపతులని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కట్టె కాలే వరకూ బీఆర్ఎస్‌లోనే ఉంటానని అన్నారు. పజ్జన్న రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ.. రాత్రి రాత్రే పార్టీలు మారే దానం నాగేందర్ లాంటి వారికి ఓటు వేస్తే మరో ప్రభుత్వం రాగానే అందులోకి మారిపోతాడని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ఐదేండ్లలో ప్రజలకు ముఖం చూపించలేదన్నారు.

మేమంతా బీఆర్ఎస్ వైపే..

- బోరబండ బైక్ ర్యాలీ విజయవంతం
- కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలె

బోరబండ బస్ టెర్మినల్ వద్ద స్థానికులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, మే 9: మేమంతా బీఆర్ఎస్ వైపే ఉన్నామని బోరబండ డివిజన్ ప్రజలు మరోసారి నిరూపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుకు మద్దతుగా బోరబండలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గురువారం ప్రచారం నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలు బైకు ర్యాలీతో మాగంటి వాహనాన్ని అనుసరించారు. దీంతో పురవీధులన్నీ గులాబీమయంగా మారాయి. సైట్-1 కాలనీ వద్ద మొదలైన ప్రచార యాత్ర మధురానగర్, బోరబండ బస్ టెర్మినల్, ఎస్సార్టీనగర్, బంజారానగర్, బాబా సైలానీనగర్, సైట్-2 కాలనీ, సాయిబాబానగర్, సైట్-3 కాలనీ, హైటెక్ హోటల్, వీకర్‌సెక్షన్, పెద్దమ్మ నగర్ వరకు కొనసాగింది. దారి పొడవునా గులాబీ సైనికులతో పాటు స్థానికులు మాగంటికి అపూర్వ స్వాగతం పలికారు. అందులో మైనార్టీలు అధిక సంఖ్యలో ఉండటం గమనార్హం. ప్రచారంలో భాగంగా వివిధ కూడళ్ల వద్ద గోపీనాథ్ మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమానికి పాటు పడేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమేనని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటులో తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలపై గట్టిగా ప్రశ్నించేది బీఆర్ఎస్‌కు చెందిన సభ్యులేనన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. సికింద్రాబాద్ స్థానం నుంచి మన పజ్జన్నను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని.. అందులో మన భాగస్వామ్యాన్ని నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయకుమార్, విజయసింహ, ఆనంద్‌కుమార్, ఏడీ మధు, ఆనంద్, రామకృష్ణయాదవ్, రమేశ్‌నాయక్, యూసుఫ్, ధర్మ, బాబూరావు, వసంతరావు, దేవమణి, సూర్యకళ, మేరీ, అజయ, సర్దార్, ముక్రమ్, సాయి, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

పద్మారావు విజయం తథ్యం

సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు విజయం తథ్యమని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యవిజయ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం డివిజన్‌లోని జవహర్‌నగర్, రహ్మత్‌నగర్, మసీదు గడ్డ ప్రాంతాల్లో పద్మారావు తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– వెంగళరావునగర్

ఖైరతాబాద్ డివిజన్ బిస్తీవాడ, చింతల్ బస్తీలలో కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్న నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు – బంజారాహిల్స్

జాతీయ పార్టీలతో తీరని అన్యాయం

హమిదుల్లానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ తన్విరాజు, సర్పంచ్ సతీశ్‌యాదవ్

శంషాబాద్ రూరల్, మే 9: జాతీయ పార్టీలతో తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని శంషాబాద్ ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్విరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కె.చంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని హమిదుల్లానగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు నీరటి రాజుముదిరాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, మాజీ సర్పంచ్ వట్టెల సతీశ్‌యాదవ్, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు ఎనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆశోక్ యాదవ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

నేతల ముమ్మర ప్రచారం

బంజారాహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్న రాష్ట్రనేత విప్లవ్‌కుమార్

బంజారాహిల్స్, మే 9: లోక్‌సభ ఎన్నికల ప్రచార గడువు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల తరపున ఆయా పార్టీల నేతలు ముమ్మరంగా ఇంటింటికీ ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం ఫిలింనగర్ బస్తీల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు బస్సుల్లో కొట్లాటలు పెట్టుకోవాల్సి వస్తోందని, కరెంట్ కష్టాలు ప్రారంభమయ్యాయంటూ పలువురు ఓటర్లు కార్పొరేటర్‌తో చెప్పడం గమనార్హం. కేసీఆర్ ఉన్నప్పుడు అన్నీ బాగున్నాయంటూ పలువురు మహిళలు పేర్కొన్నారు. బంజారాహిల్స్ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రనేత కె.విప్లవ్‌కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి పలు బస్తీల్లో ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దానంకు మద్దతుగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గురువారం బంజారాహిల్స్ రోడ్ నం.11లోని సింగాడకుంట, అంబేద్కర్‌నగర్, శ్రీరాంనగర్ బస్తీ ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి తరపున ఫిలింనగర్ బస్తీల్లో బీజేపీ నేతలు బోజిరెడ్డి, శేఖర్, శ్రీనివాస్, అరుణ్‌కుమార్ నాయకత్వంలో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు.

హిమాయత్‌నగర్‌లో కాంగ్రెస్ నేతల ప్రచారం

హిమాయత్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హిమాయత్‌నగర్, మే 9: సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరుతూ.. కాంగ్రెస్ నాయకులు గురువారం హిమాయత్‌నగర్‌లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి, నాయకులు రామన్‌గౌడ్, సంధ్యారాణి, ముజ్జులాల్, జ్ఞానేశ్వర్, మహేశ్, జక్కి తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కే ప్రజల ఆశీర్వాదం

- ఇంటింటికీ గులాబీ శ్రేణుల ముమ్మర ప్రచారం
- మంగళ హారతులు, పూలవర్షం కురిపించిన ప్రజలు

గాంధీకుటీర్ బస్తీలో మంగళహారతితో పజ్జన్నకు స్వాగతం పలుకుతున్న మహిళలు

హిమాయత్‌నగర్, మే 9: ప్రజా ఆశీర్వాదం ఉన్నదని, భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. గురువారం రాత్రి గాంధీకుటీర్ బస్తీ, వెంకటస్వామినగర్, హిమాయత్‌నగర్‌లో ఎన్నికల ఇన్‌చార్జీలు ఎంఎన్ శ్రీనివాస్, జె.హేమలతయాదవ్, బాబు యాదవ్‌లతో కలిసి ఇంటింటికీ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని పద్మారావుగౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశా రు. గాంధీకుటీర్ బస్తీవాసులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొల్కుల శ్రీకాంత్, కృష్ణయాదవ్, ఐలమ్మ, సయ్యద్ బిన్ ఖార్వన్, అనీష్, నవీన్, కమల్, యాదగిరి, రామకృష్ణ, సయ్యద్, శ్రీకాంత్, విఠల్, ఫసీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తుదివిడత ప్రచారం.. హాజరుకానున్న కేటీఆర్

జూబ్లీహిల్స్, మే 9: యూసుఫ్‌గూడ మహమూద్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 11న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభ నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లోక్‌సభ ఎన్నికల తుది విడత ప్రచారానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని పార్టీ శ్రేణులు తెలిపారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ లోక్‌సభ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.

హంతకుడి కోసం ముమ్మర గాలింపు

వెంగళరావునగర్, మే 9: హత్యకు గురైన సాఫ్ట్‌వేర్ ఫ్యాకల్టీ రవికుమార్ కేసును ఛేదించేందుకు 5 బృందాలు రంగంలోకి దిగాయి. హతుడి స్వగ్రామమైన కృష్ణా జిల్లా గంపలగూడెంకు పోలీసు బృందాన్ని పంపారు. నగరంలోని ఎల్లారెడ్డిగూలోని ఇంజినీర్స్‌కాలనీ ఫ్రిబ్జీ రెసిడెన్సీకి మరో పోలీసు బృందం చేరుకుని ఆరా తీస్తున్నారు. హత్య జరిగిన ప్రాంతంలో నలువైపుల రహదారులపై ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అపార్ట్‌మెంట్‌లోని సీసీటీవీ పుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. మాస్క్ ధరించిన ఆగంతకుడే హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. అని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు పంజగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్ తెలిపారు.

బీజేపీని భూస్థాపితం చేద్దాం

మణికొండ ప్రచారంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి

మణికొండ, మే 9: మోదీ పాలనలో అచ్చేదిన్ ఆయేగా.. అని చెప్పి సచ్చేదిన్ తెచ్చిన బీజేపీని భూస్థాపితం చేయాలని మాజీ ఎం పీపీ తలారి మల్లేశ్‌ముదిరాజ్, మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బుద్దోల్ శ్రీరాములు, కౌన్సిలర్లు వసంత్‌రావుచౌహాన్, ఆలస్యం నవీన్‌కుమార్, బుద్దోల్ కావ్య, శైలజవినోద్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, సింగదాసరి ప్రకాశ్, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్, గోరుకంటి విఠల్, గుట్టమీది నరేందర్, బాబు, బండమీది మల్లేశ్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలిపురం ప్రచారంలో నాయకులు

పద్మశాలిపురంలో..

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు బీఆర్ఎస్ కృషి చేస్తుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. కాసానికి మద్దతుగా గురువారం పద్మశాలిపురంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కాశిగారి యాదగిరి, సంకురి జయప్రకాశ్, యంజాల మహేశ్ రాజ్, సీతారాం, మహిపాల్, మసన వెంకటేశ్, కమ్మూర్తి ఎల్లప్ప, పున్న యాదగిరి, రచ్చ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

అభివృద్ధి, సంక్షేమానికే ఓటేయండి..

బండ్లగూడ: బీఆర్